# DEPARTMENT OF MECHANICAL ENGINEERING

## PLACEMENTS

### ప్రాంగణ ఎంపికల్లో కిట్స్ ప్రతిభ

మార్కాపురం: కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు చెన్నైకి చెందిన జేకేఎం డైనమెటిక్స్ ఆటోమేటివ్ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కంపెనీ హెచ్ఆర్ మేనేజర్స్ ఫిలిప్, చార్లెస్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు రాత పరీక్షలు, బృంద చర్చలు, మౌఖిక పరీక్షలు నిర్వహించి 11మంది విద్యార్థులను గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజినీర్లుగా ఎంపిక చేసినట్లు తెలి పారు. కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అం దిపుచ్చుకుని అభివృద్ధి చెందాలన్నారు. మెకానిక్ విభాగానికి చెందిన షేక్ మహమ్మద్ తౌఫిక్, రాజు, శివకోటేశ్వరరావు, హర్షవర్దన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీను, ఈసీఈ విభాగానికి చెందిన అరుణకుమారి, మల్లికార్జున, మౌనిక, తేజస్విని, ఈఈఈకి చెందిన జె.శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, మెకానికల్ విభాగ అధిపతి వై.వి.బలరామకృష్ణ, ప్లేస్‌మెంట్ అధికారి ప్రసన్న మురళీకృష్ణ, కో–ఆర్డినేటర్స్ రాజు, సయ్యద్ ఇలియాజ్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సాక్షి Fri, 01 March 2019
https://epaper.sakshi.com/c/37169087

---

శుక్రవారం 1 మార్చి 2019

### ప్రాంగణ ఎంపికలో కిట్స్ విద్యార్థులు ఎంపిక

మార్కాపురం, మేజర్‌న్యూస్ః స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బిటెక్ విద్యార్థులకు జెకెయం డైనమిటిక్స్ ఆటోమోటివ్, చెన్నై కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్



డా.అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. ఈ ఎంపికల్లో 11 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపికయ్యారని కంపెనీ హెచ్ఆర్ మేనేజర్స్ ఫిలిప్, చార్లెస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కృష్ణచైతన్య, ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి, యంబిఏ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, మెకానికల్ విభాగపు అధిపతి కె.శ్రీనివాస్, ఈఈఈ విభాగపు అధిపతి వై.వి.బలరామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డా.పి.ప్రసన్న మురళీ కృష్ణ, కోఆర్డినేటర్స్ యం.రాజు, సయ్యద్ ఇలియాజ్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

సూర్య ప్రకాశం Fri, 01 March 2019
epaper.suryaa.com/c/37168951

---

ప్రజాశక్తి

మార్కాపురం 15

శుక్రవారం 1 మార్చి 2019



ఎంపికైన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

ప్రాంగణ ఎంపికలో...

### సత్తా చాటిన 'కిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు చెన్నయ్‌లోని ప్రముఖ 'జె.కె.ఎం.డైనమిక్స్ ఆటోమోటివ్ కంపెనీ' ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఈ ఎంపికలో కంపెనీ హెచ్ఆర్ మేనేజర్లు ఫిలిప్, చార్లెస్‌లు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్రాత పరీక్ష, బృంద చర్చలు, మౌఖిక పరీక్షలు నిర్వహించి 11 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య, ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, ఎంబిఎ ప్రిన్సిపల్ బి.ప్రభాకర్, మెకానికల్ విభాగాధిపతి వై.వి. బలరామకృష్ణలు అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రసన్నమురళీకృష్ణ, కో ఆర్డినేటర్స్ ఎం.రాజు, సయ్యద్ ఇలియాజ్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

Fri, 01 March 2019
epaper.prajasakti.com/c/371689

---

### ప్రాంగణ ఎంపికల్లో 46 మంది కిట్స్ విద్యార్థులు ఎంపి

మార్కాపురం, మేజర్‌న్యూస్ః స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల బిటె ఫైనలియర్ అన్ని విభాగాల విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి సంస్థ కార్వీ డే మేనేజ్‌మెంట్ సర్వీసెస్, చెన్నై వారిచే ప్రాంగణ ఎంపికలను నిర్వహించిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. ఈ ప్రాంగ ఎంపిక కు హెచ్ఆర్ మేనేజర్ శ్రీధర్ హాజరై విద్యార్థులకు వ్రాత పరీక్ష, బృం చర్చలు, ముఖాముఖి పరీక్షలు నిర్వహించి 46మంది విద్యార్థులను గ్రాడ్యుయే ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను కృష్ణ చైతన్య, ప్రి పాల్ డా.వి.కృష్ణారెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.పి.ప్రసన్న మురళీకృష్ణ, వివి విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ విభాగపు కోఆర్డినేట అభినందించారు.



సూర్య ప్రకాశం Thu, 28 March 2019
epaper.suryaa.com/c/37986347

# సాంకేతిక ప్రదర్శనల్లో కిట్స్ ప్రతిభ



**విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రటరీ కృష్ణచైతన్య**

**మార్కాపురం:** ఒంగోలులోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఈ నెల 16న జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ మేనేజ్ మెంట్ ఫెస్ట్ ఫ్యూజన్ 2కే19లో కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగ విద్యార్థులు అరవింద్, మల్లికార్జునరావులు ప్రతిభ చూపి ద్వితీయ స్థానం సాధించినట్లు కిట్స్ కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒంగోలులో జరిగిన వివిధ పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఒంగోలులోని సృజన 2కే 19లో పోస్టర్ ప్రజంటేషన్ ఈవెంట్ నందు బ్లేడ్ లెస్ వైండ్ టర్బైన్ అంశంపై ద్వితీయ బహుమతిని సాధించినట్లు తెలిపారు. ఈ నెల 22, 23తేదీల్లో గుంటూరు విజ్ఞాన్ యూనివర్శిటీలో జరిగిన జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో సివిల్ విభాగ విద్యార్థులు బాషావలి, ఎం.యశ్వంత్, వి.మణికం ఠలు టెక్నికల్ క్విజ్ ఈవెంట్‌లో మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. నరసింహ, సుబ్బారావు, భీమలింగలు టెక్నికల్ క్విజ్‌లో మూడో బహుమతి సాధించినట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య, ప్రిన్సిపల్ వి.కృష్ణారెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, అకడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్, ఈఈఈ విభాగ అధిపతి బలరామకృష్ణారావు, సివిల్ విభాగాధిపతి రాజశేఖర్ పాల్గొన్నారు.

సాక్షి ప్రకాశం
Tue, 26 February 2019
https://epaper.sakshi.com/c/37076633

# 'కిట్స్' విద్యార్థులకు ఉద్యోగాలు

**విశాలాంధ్ర–మార్కాపురం :** స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు జెకెఎం డైనమిటిక్స్ ఆటో మోటివ్ చెన్నై కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణచైతన్య తెలిపారు. ఈ ఎంపికలో కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్స్ ఫిలిప్ మరియు డార్లెన్ హాజరై విద్యార్థులకు వ్రాతపరీక్ష, బృంద చర్చలు మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించి 11 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. మెకానికల్ విభాగానికి చెందిన షేక్ మహమ్మద్‌తౌఫిక్, జె రాజు, పి శివకోటేశ్వరరావు, ఎస్ హర్షవర్ధన్, వైవి శ్రీకాంత్‌రెడ్డి, ఎం శ్రీను, ఇసిఇ విభాగానికి చెందిన ఎ అరుణకుమారి, పి మల్లికార్జున, పి మౌనిక, డి తేజశ్విని, ఇఇఇ విభాగపు జె శ్రీనివాసరెడ్డిలు ఎంపికైన విద్యార్థులను కృష్ణచైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, ఎంబిఏ ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, మెకానికల్ విభాగపు అధిపతి కె శ్రీనివాస్ ఇఇఇ విభాగపు అధిపతి వైవి బలరామకృష్ణ అభినందించారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి ప్రసన్న మురళీ కృష్ణ, కో ఆర్డినేటర్స్ ఎం రాజు, సయ్యద్ ఇలియాజ్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల బృందం

epaper.eenadu.net

# ఉద్యోగాలకు 11 మంది ఎంపిక

దేవరాజుగట్టు(పెద్దారవీడు), న్యూస్‌టుడే: స్థానిక కిట్స్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాల విద్యార్థులు 11 మంది ఎంపికయ్యారని కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య తెలిపారు. గురువారం చెన్నైకి చెందిన జేకేఎం ఆటోమోటివ్ డైనమెటిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయన్నారు. ఇందులో మెకానికల్ విభాగానికి చెందిన మహ్మద్, రాజు, శివ కోటేశ్వరరావు, హర్షవర్ధన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీను, ఈసీఈ విభాగానికి చెందిన అరుణకుమారి, మల్లికార్జున, మౌనిక, తేజశ్విని, ఈఈఈ విభాగానికి చెందిన శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, బలరామకృష్ణ, ప్రసన్నమురళి, సయ్యద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

Date : 01/03/2019 EditionName : TELANGANA PageNo : 02

# ప్రాంగణ ఎంపికల్లో 46 మంది విద్యార్థుల ఎంపిక

**మార్కాపురం(వన్‌టౌన్), మార్చి 27:** స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళ జాతి సంస్థ చెన్నైకు చెందిన కార్వీ డేటా మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా 46 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీధర్ విద్యార్థులకు రాత పరీక్ష, బృంద చర్చలు, ముఖాముఖి పరీక్షలు నిర్వహించి ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేశారు. వీరికి వార్షిక వేతనం రూ.1.80 లక్షలు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. ప్రసన్న మురళీ కృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి Thu, 28 March 2019
https://epaper.andhrajyothy.com/c/37986626

# ప్రాంగణ ఎంపికలో సత్తాచాటిన 'కిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థ కార్వీడేటా మేనేజ్‌మెంట్ సర్వీసెస్ చెన్నై వారిచే బుధవారం ప్రాంగణ ఎంపిక కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికకు కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీధర్ హాజరై విద్యార్థులకు రాత పరీక్ష, బృంద చర్చలు, ముఖాముఖి పరీక్షలు నిర్వహించి 46 మంది విద్యార్థులకు గ్రాడ్యువేట్ ట్రెనింగ్ ఇంజనీర్లుగా ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థుల వార్షిక వేతనం రూ. 1.80లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణ ఎంపికకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ అన్నా వెంకటరాంబాబు, కరస్పాడెంట్ డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య, ప్రిన్సిపల్ డాక్టర్ వి క్రిష్ణారెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రసన్నమురళీకృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ విభాగపు కోఆర్డినేటర్లు తదితరులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులో కళాశాల సిబ్బంది

Thu, 28 March 2019
epaper.prajasakti.com/c/37986274